# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, తెలంగాణ
28 డిసెంబర్ 2025



# వణికిస్తున్న చలి.. పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**మంచు దుప్పట్లో పల్లెలు**

**10 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రత**

**పగలూ, రాత్రీ అదే తీవ్రత**

**రెండు వారాలుగా తీవ్ర ఇబ్బందులు**

**పెరిగిన ఉన్ని దుస్తుల కొనుగోళ్లు**





**కోదాడ/నినాదం:** చలి పంజా విసురుతున్నది. జనాల్ని గజగజ వణికిస్తున్నది. వాతావరణం మార్పు కారణంగా రోజురోజుకూ చలి తీవ్రత బాగా పెరిగిపోతున్నది. తెల్లవారుజాము నుంచే మంచు దుప్పటి కప్పేసి.. పగలంతా చలిగాలులతో జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. పగలు రాత్రులు తేడాలేకుండా గత రెండు వారాల నుంచి అదేస్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సూర్యాపేట జిల్లాలో 10 నుంచి 12 డిగ్రీలకు మించకుండా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బయటకు వెళ్లాలంటే జనం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక చంటి పిల్లలు అయితే చలిగాలులకు తట్టుకోలేక జలుబులతో ఆసుపత్రి పాలవుతున్నారు. వృద్ధుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. చలిమంట లేకుండా తట్టుకోలేకపోతున్నారు. దగ్గు, జలుబు జ్వరాలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**రోజంతా చలి..**

రాత్రీపగలు తేడా లేకుండా రోజంతా చలి తీవ్రత అదే స్థాయిలో ఉండటంతో జనం బయటకు రాలేకపోతున్నారు. ఉదయం వాకింగ్ చేసే వాళ్లు కూడా చలి ప్రభావానికి ఇంటికే పరిమితమవుతున్నారు. చిరు వ్యాపారులు ఉదయం 11 గంటల వరకు ఇంటివద్దనే ఉంటున్నారు. కూరగాయల మార్కెట్కు సైతం జనం రాకపోవడంతో వ్యాపారులు చలికి తట్టుకోలేక ఇంటిముఖం పడుతున్నారు. పగలు, రాత్రులు అవే ఉష్ణోగ్రతలు ఉండటంతో పట్టపగలు నుంచి రాత్రి వరకు రగ్గులు, స్వెట్టర్లు వేసుకుని గడిపేస్తున్నారు. 10 నుంచి 12 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చల్లని నీరు తాగలేక వేడినీరు తాగినా జలుబు మాత్రం జనాన్ని వదలడం లేదు.

**పెరిగిన ఉన్ని దుస్తుల కొనుగోళ్లు**

పెరిగిన చలితో చలి దుస్తులకు డిమాండ్ బాగా పెరిగింది. ఢిల్లీ, కశ్మీర్ రగ్గులు, స్వెటర్లు, మఫ్లర్లు, మంకీ క్యాప్స్, గ్లౌజుల పేరిట వ్యాపారులు విక్ర యాలు చేపడుతుండగా.. సాయంత్రం వేళల్లో విక్ర యాలు అధికంగా ఉంటున్నాయి. ఉన్నితో తయారు చేసిన నాణ్యమైన దుస్తులను కొనుగోలు చేస్తు న్నారు. చలి దుస్తులకు టిబెటిన్లు ప్రత్యేకం కావడం తో శీతాకాలం వచ్చిందంటే నాలుగు నెలలు ఆ కుటుంబాలు కోదాడ ను తమ సొంత గడ్డగా భావించి విక్రయాలు చేపడతారు. ఢిల్లీ, కశ్మీర్ వంటి ప్రాం తాల్లో ప్రత్యేకంగా చలి దుస్తులు తయారు చేయించి ప్రతి ఏటా 10 టిబెట్ కుటుంబాలు వలస వచ్చి ఇక్కడ జీవనోపాధి పొందుతున్నారు. చలి దుస్తుల రకాలు, నాణ్యతలను బట్టి ధరలు నిర్ణయించి విక్రయిస్తున్నారు. రగ్గులు రూ. 900 నుంచి రూ. 2 వేలు ఆ పైన ధరలు ఉండగా.. పెద్దవారికి స్వెటర్లు రూ.450 నుంచి రూ. 1000ల వరకు, మంకీ క్యాప్లు రూ.10 ఆపైన, గ్లౌజులు రూ.70 నుంచి రూ.120ల వరకు విక్రయిస్తున్నారు. ఇక పిల్లలకైతే రూ. 400ల నుంచి రూ.600ల వరకు, మహిళల స్వెటర్లు రూ.500ల నుంచి రూ.1,200ల వరకు విక్రయిస్తున్నారు....

**జాగ్రత్తలు తీసుకోవాలి..**

**– డాక్టర్ పార్థసారథి, చిన్న పిల్లల వైద్య నిపుణులు, కోదాడ**



చలి తీవ్రత బాగా ఉంది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు తగ్గిపోతున్నాయి. ఇలాంటి వాతావరణంలో పిల్లలను బయటకు పంపించడం మంచిది కాదు. వృద్ధులు కూడా బయటకు వెళ్లరాదు. తప్పనిసరిగా మాస్కు ధరించుకోవాలి. స్వెట్టర్లు వెచ్చని దుస్తులు వేసుకోవాలి. ప్రతిరోజు ఉదయం సాయంత్రం కాచి చల్లార్చిన నీరు తాగాలి ముఖ్యంగా చిన్నపిల్లలు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలుబు చేస్తే చాలారోజుల వరకు తగ్గదు. మొబలైజర్ పెట్టే పరిస్థితి రాకుండా చూసుకోండి. ఇమ్యూనిటీ తక్కువగా ఉంటుంది. పరిస్థితి సీరియస్ అవుతుంది. వేడి వేడి ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలి.

## అపరిశుభ్రంగా కృష్ణా జలాల ట్యాంకులు

**ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**శుభ్రం చేయించిన సర్పంచ్ జిల్లా అలివేలు కృష్ణయ్య**



**మునుగోడు, డిసెంబర్ 26 (నినాదం):** దామెర భీమనపల్లి గ్రామంలో, గత రెండు సంవత్సరాలుగా కృష్ణా జలాల ట్యాంకీలు శుభ్రం లేకపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. అది చూసిన గ్రామ నూతన సర్పంచ్ జిల్లా అలివేలు కృష్ణయ్య శనివారం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులతోని, ట్యాంకులను శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, 10వ వార్డ్ మెంబర్ చెక్క సురేష్ జిల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చలమల్ల కృష్ణారెడ్డి పరామర్శ



**మునుగోడు, డిసెంబర్ 27 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ మండలం కమ్మగూడెం గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఇజ్రాయిల్ మరణించగా.. విషయం తెలుసుకొని వారి నివాసానికి చేరుకొని వారి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారి భౌతికకాయానికి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి. అలాగే చండూరు మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మహమ్మద్ జావిద్ తల్లి మరణించగా, వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతికయానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, మునుగోడు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహా గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## సర్పంచ్‌ను సన్మానించిన దుదిల్ల శీనుబాబు



**మహాదేవపూర్ డిసెంబర్ 27, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ తుంగల శ్రీజలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు సన్మానించారు. శనివారం మండల కేంద్రంలో అయ్యప్ప పడిపూజలు పాల్గొనడానికి వచ్చినా ఆయన పూజల అనంతరం సర్పంచ్ గృహానికి వెళ్లి సర్పంచ్ ఉప సర్పంచ్ లను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన నూతనంగా ఎన్నికైన సర్పంచు ఉపసర్పంచ్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు కొండంత అండ

**చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్**



**మునుగోడు, డిసెంబర్ 27 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని, వివిధ వార్డుల నుంచి ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మునుగోడు శాసన సభ్యులు ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. సహకారంతో మంజూరైన చెక్కులను లక్కారం క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండని దాని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని, ఈ పథకం ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం అందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండమిది వెంకటేష్, వార్డు అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్, నలగొండ జిల్లా యువజన ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ , యువజన నాయకులు శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 27 (నినాదం):** ఘనపురం మండలం ఉప్పరిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మండ్ల సుధాకర్ తండ్రి మండ్ల చిన్న వెంకటయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. వనపర్తి పట్టణంలోని గాంధీ చౌక్ కు చెందిన డాక్టర్ లివింగ్ స్టన్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, పలుస రమేష్ గౌడ్, పరంజ్యోతి, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం తిరుమల్, మండల పార్టీ అధ్యక్షులు రామకృష్ణయ్య, మురళి సాగర్, చిట్యాల రాము, మంద రాము, క్రాంతి కుమార్, బుజ్జి రెడ్డి, సురేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బాలరాజు, ఉప సర్పంచ్ కురుమూర్తి, పార్టీ నాయకులు విష్ణు, రాములు తదితరులు పాల్గొన్నారు

# అక్రిడిటేషన్ల జీవో 252ను సవరించండి

**ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్‌కు**

**టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 27(నినాదం):** తెలంగాణ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన జీవో 252 ను సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ ప్రతినిధి వర్గం శనివారం సమాచార భవన్ లో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంకను కలసి 252 జీవో లో తీసుకు రావలసిన మార్పులను సూచించింది. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయకుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడి బాపురావులతో పాటు నాయకులు రఘురాం, పద్మనాభరావు తదితరులు కమీషనర్ తో సుదీర్ఘ చర్చలు జరిపారు. అక్రిడిటేషన్ల జీవోకు తగిన సూచనలు చేస్తూ మార్పులు సూచించాల్సిందిగా ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి కమిషనర్ సూచించారు. డెస్క్ జర్నలిస్టులకు, రిపోర్టర్లకు వేర్వేరు రకాల కార్డులు జారీ చేయడం పట్ల ఫెడరేషన్ ప్రతినిధి వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది. అదే విధంగా వార, పక్ష, మాస దినపత్రికల అర్హతకు సంబంధించి జారీ చేసిన నిబంధనలో మార్పులు తీసుకురావాలని కోరారు. వార పత్రికలకు కనీసం 45 సంచికలు, పక్షపత్రికలకు కనీసం 22 సంచికలు, మాసపత్రికలకు కనీసం 11 సంచికలు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని కోరారు. ఈ విధానం పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, న్యాయమైన జర్నలిస్టులను తొలి దశలోనే వ్రృత్తికి దూరం చేసేందుకు ఈ జీవో తోడ్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దినపత్రికలు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(పీఆర్ జీఐ) నుండి సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. కేబుల్ చానళ్ళకు విధించిన కఠినమైన నిబంధనను సడలించాలని సూచించారు. జీవో 252 పాత్రికేయులపై సెన్సార్షిప్ విధించినట్లుగా ఉందని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులకు విధించిన 30 సంవత్సరాల అనుభవ నిబంధనలను 15 సంవత్సరాలకు కుదించాలని కోరారు.

## టీఎస్‌యూటీఎఫ్ మల్లాపూర్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మండల అధ్యక్షుడిగా బబ్బూరి రాజేందర్**

**ప్రధాన కార్యదర్శి ఉత్కం నిరంజన్ గౌడ్**





**మల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం) :** మల్లాపూర్ మండల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (టీఎస్‌యూటీఎఫ్) ఎనిక శనివారం జరిగింది. మండల కమిటీని ఎన్నికల అధికారిగా వేముల శ్రీనివాస్,పరిశీలకులుగా శ్యామ్‌సుందర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మొగిలిపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బబ్బూరి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా మల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఉత్కం నిరంజన్ గౌడ్ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జె.సుదాకర్(ధామ్ రాజ్ పల్లి),అరుణ(చిట్టాపూర్), మహిళా ఉపాధ్యక్షురాలిగా ఏ.కృష్ణవేణి (మొగిలిపేట) బాధ్యతలు చేపట్టారు. కోశాధికారిగా ఎస్.గణేష్, కార్యదర్శులుగా రాజా మల్లేష్,శంకర్,సౌజన్య (మల్లాపూర్),సౌజన్య (నడికూడ), శ్యామల ఎంపికయ్యారు. ఆడిట్ కన్వీనర్గా ఎస్.రాజు , ఓటింగ్ కన్వీనర్గా జగన్‌మోహన్, సంక్షేమ కన్వీనర్గా వి.శ్రీనివాస్, మహిళా కన్వీనర్గా ఎస్.ప్రవళిక, సహ కన్వీనర్గా దివ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బబ్బూరి రాజేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సమాఖ్య తరఫున నిరంతరం పోరాడతామని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.

# డిసిసి కార్యవర్గ సభ్యుల ఎన్నిక సమావేశం



**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 27 (నినాదం):** సూర్యాపేట పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి పరిశీలకులు బిజ్జీ ఛత్రు రావు, మారాల మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందరరేగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటుపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు దక్కుతాయని అన్నారు .జనవరి ఒకటో తేదీ వరకు జిల్లా కమిటీ పూర్తి అవుతుందని పదవులు రాని వాళ్ళు ఎవరు అధైర్య పడకూడదని తెలిపారు. ప్రతి కార్యకర్త సహాయ సహకారంతో సూర్యాపేట జిల్లాలో అత్యధిక గ్రామపంచాయతీ స్థానాలను గెలుపొందామని గుర్తు చేశారు. నియోజకవర్గంలో రెండు ఉపాధ్యక్షులు, నాలుగు జనరల్ సెక్రెటరీ, మండలానికి ఒక సెక్రటరీ నియమించి ,డిసిసి కమిటీని పూర్తి చేస్తామని అన్నారు రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి మున్సిపల్ ఎన్నికల కొరకు ఇప్పటినుండే కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం కింద ఏనుగు వెంకట్ రెడ్డి దరఖాస్తు




**మల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం) :** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ఏనుగు వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజల ప్రయోజనాల కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద శనివారం దరఖాస్తు చేసుకున్నారు. గత 2 సంవత్సరాల కాలానికి సంబంధించిన ఇంటి పన్నుల వసూళ్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, వీధి దీపాల వివరాలు, గ్రామ పంచాయతీ ఆదాయ–వ్యయాలపై పూర్తి సమాచారం కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కు దరఖాస్తు అందించారు. సమాచారం తెలుగులో అందించాలని కోరారు.

## సర్పంచ్ రమేష్‌ను సన్మానించిన తహశీల్దార్



**ఖానాపురం డిసెంబర్ 27( నినాదం):** ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన దాసరి రమేష్ ఖానాపురం తహశీల్దార్ నంగునూరు రమేష్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఖానాపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన దాసరి రమేష్ ను తహశీలార్దు నంగునూరు రమేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందరరేగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. అందుకు మీ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ రాజా రేణుక, ఆర్.ఐ లు గాయత్రి,స్వామి రికార్డు అసిస్టెంట్లు సుధాకర్ శివకోటి జీపీవోలు స్వప్న,రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ పేట చెరువుల్లో ఉచిత చేప పిల్లలు



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 27 (నినాదం):** గోపాల్ పేట పెద్ద చెరువు, కత్వ చెరువులకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసింది. ఇందులో భాగంగా శనివారం పెద్ద చెరువులో ఒక లక్ష 80 వేల చేప పిల్లలు, కత్వ చెరువులో 94 వేల చేప పిల్లలను వదిలారు. చెరువుల్లో విడిచిన చేపలలో బొచ్చెలు, రావటలు, మేరీగాలు అనే రకాల చేపలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రోల్ల స్వప్న భాస్కర్, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు పుట్టా బాలరాజు, జిల్లా డైరెక్టర్ నాగేంద్ర, గోపాల్ పేట మత్స్యకార సంఘం అధ్యక్షులు బి.బాలరాజు, మాజీ అధ్యక్షులు జానంపేట బాలయ్య, ఉపాధ్యక్షులు ఎస్.రాములు, సెక్రటరీ కె.చంద్రయ్య, మత్స్యకార సంఘం డైరెక్టర్లు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు రాకపోతే పాఠశాల గదులకు తాళం

**మాజీ సర్పంచ్ హెచ్చరిక**



**మల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం) :** మల్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మూడేళ్ల క్రితం మన ఊరు మనబడి లో భాగంగా జరిగిన తరగతి గదుల మరమ్మత్తులు, కొత్త గదుల నిర్మాణానికి బిల్లులు రాకపోవడంతో అప్పులు, వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్నామని రేగుంట మాజీ సర్పంచ్ రంగు రామ గౌడ్ తెలిపారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వినతి పత్రం అందజేశారు. జనవరి 10వ తేదీలోగా బిల్లులు రాకపోతే జనవరి 20న పాఠశాల గదులకు తాళం వేసి పాఠశాల ముందు నిరసన తెలుపుతామని హెచ్చరించారు. బిల్లు సమస్యలపై అధికారులకు విన్నవించి బిల్లులు ఇప్పించాలని కోరారు.

# ఉర్దూ జర్నలిస్టులకు సముచిత స్థానం పట్ల హర్షం



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 27 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు జారీ చేసేందుకు కొత్త జీవో తీసుకొచ్చిందని, తెలుగు జర్నలిస్టులతో సమానంగా ఉర్దూ జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పించడం పట్ల టియుడబ్ల్యూజే (ఐజేయూ) వనపర్తి జిల్లా ఉర్దూ రిపోర్టర్లు ఎండి. నసీరుద్దీన్,ఎండి.కమాలు రహమాన్, ఎండి.యాకుబ్ అలీ, మొహమ్మద్ సిరాజుద్దీన్, మొహమ్మద్ అలీ, మహమ్మద్ మైనుద్దీన్,మహమ్మద్ అబ్దుల్ సలాం,అజహార్ ఖాద్రి, మహమ్మద్ గయాసొద్దీన్ లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ టియుడబ్ల్యూజె (ఐజేయూ) పోరాట ఫలితంతో తెలుగు జర్నలిస్టులతో సమానంగా ఉర్దూ జర్నలిస్టులకు రాష్ట్ర, జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో సముచిత స్థానం కల్పించినందుకు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ కి టియుడబ్ల్యూజే (ఐజేయూ) వనపర్తి జిల్లా ఉర్దూ రిపోర్టర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎడపల్లి సర్పంచ్‌ని సన్మానించిన దుద్దిళ్ల శ్రీను బాబు



**మహాదేవపూర్, డిసెంబర్27,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన మోతే నీల రాణి సాంబయ్య, ఉప సర్పంచ్ గోగుల రాజ ముద్దుల కృష్ణను శనివారం రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. వార్డు సభ్యులు చేకూర్తి శేఖర్, కన్నూరి పద్మ రవి. మోతే నాగమణి సమ్మయ్య లకు శుభాకాంక్షలు తెలిపారు.

# వేంకటేశ్వరస్వామి ఆలయానికి విరాళం



**ఖానాపురం, డిసెంబర్ 27 (నినాదం):** ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామపంచాయితీ రామలింగయ్య పల్లె గ్రామానికి చెందిన పరిటాల నాగేశ్వర్ రావు –కవిత దంపతుల కుమార్తె హైదరాబాద్ నందు సాఫ్ట్ వేర్ ఉద్యోగం( ఇనోసేస్ కంపెనీ )చేస్తున్న కుమారి లహరి తన తొలి వేతనం నుండి బుధరావుపేటలోని శ్రీ భూ నీలా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయ అభివృద్ధి కొరకు చెక్కుద్వారా రూ 50,116లు విరాళంగా అందించారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అర్చకులు , ఆలయా కమిటీ శ్రీ వేంకటేశ్వరస్వామి ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, అర్చకస్వామి, ఆలయకమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శీనుబాబు



**మహాదేవపూర్ డిసెంబర్ 27, (నినాదం):** రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల శీను బాబు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిఎసిఎస్ మాజీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చల్ల తిరుపతిరెడ్డి రమ దంపతుల ఆహ్వానం మేరకు వారి గృహంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి అభిషేకం అర్చన కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి ఐక్యత ను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కోట రాజబాబు, మహదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ పటిష్టమెప్పుడు?







**పాలేరు, డిసెంబర్ 27 (నినాదం):** జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయపడినట్లు భారతదేశం గ్రామాల్లోనే నివసిస్తున్నది.కాబట్టి గ్రామ స్వరాజ్యం నెలకొనాలంటే అట్టడుగు స్థాయిలోని ప్రజాస్వామ్యంలో స్థానిక ప్రజలు భాగస్వామ్యం తప్పని సరి.మనదేశంలో ప్రాచీన కాలం నుంచే గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ కొనసాగు తున్నదని చెప్పవచ్చు.కౌటిల్యుని అర్థశాస్త్రంలో గ్రామాధికారుల గురించి, మెగస్తనీస్ ఇండికాలో పాటలీపుత్ర నగరపాలన గురించి పేర్కొన్నారు.చోళులు స్థానిక స్వపరిపాలనకు పెద్దపీట వేశారు.బ్రిటిష్ వలస పాలన కాలంలో రిప్పన్ స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు కృషి చేశాడు.అనంతరం భారత ప్రభుత్వం కూడా స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి రాజ్యాంగం లో నిబంధన 40 ప్రకారం
గ్రామ పంచాయితీల ఏర్పాటుకు అవకాశం కల్పించింది.గ్రామీణాభివృద్ధి ద్వారానే భారతదేశం అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఉద్దేశ్యం తో 1952లో సాముదాయక అభివృద్ధి కార్యక్రమాన్ని,1953లో జాతీయ విస్తరణ కార్యక్రమాన్ని ప్రారంభించి వాటి అమలు తీరును పరిశీలించి స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు సంబంధించిన సూచనలు చేయడానికిగాను బల్వంతరాయ్ మెహతా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కమిటీ సిఫార్సుల మేరకు దేశంలో మూడంచెల పంచాయతీరాజ్ (పీఆర్) వ్యవస్థ ను నెలకొల్పడం జరిగింది.అనంతరం జనతా ప్రభుత్వం అశోక్ మెహతా కమిటీని
ఏర్పాటుచేసి స్థానిక ప్రభుత్వాలు ఏర్పాటుకు గల మరిన్ని సూచనలను తీసుకోవడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం 1980వ దశకంలో అనేక కమిటీలను,కమిషన్లను వేసి పంచాయతీరాజ్ వ్యవస్థలోని లోపాలను తెలుసుకొని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేసింది.చివరకు 1993లో 73 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ బద్ధతను కల్పించడం జరిగింది.

**సమాంతర సంస్థల ఏర్పాటు...**

పంచాయతీరాజ్ వ్యవస్థ నిజమైన ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు ప్రతీక ప్రజా స్వామ్యంలో ప్రజలే పాలకులు కాబట్టి భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజల వల్ల,ప్రజల కొరకు,ప్రజల చేత ఏర్పాటు చేయబడ్డ స్థానిక ప్రభుత్వాలు ప్రజా చైతన్యానికి నిదర్శనం అని చెప్పవచ్చు.అయితే వాస్తవంలో మాత్రం పంచాయతీరాజ్ వ్యవస్థలోని వివిధ స్థాయిలకు సమాంతరంగా మరికొన్ని సంస్థలు కొనసాగడం వల్ల పంచాయతీరాజ్ వ్యవస్థల లక్ష్యాలు హరించి వేయబడుతున్నాయనే విమర్శలున్నాయి. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల చేత ఎన్నికైన స్థానిక ప్రభుత్వాలు చేసే పనులను ఈ సమాంతర వ్యవస్థలు చేయడంవల్ల వాటి మధ్య అధికారం,నిధులు,ఆధిపత్యం వంటి అనేక అంశాల్లో ఘర్షణ నెలకొని స్థానిక ప్రాంత అభివృద్ధికి విఘాతం కలిగే ప్రమాదముందని స్థానిక ప్రతినిధులు తరచూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజానికి మన దేశంలో 73వ రాజ్యాంగ సవరణ రావడానికి ముందు నుంచే కొన్ని సమాంతర సంస్థలు కొన సాగుతూ వస్తున్నాయి.ఉమ్మడి ఆటవీ యాజమాన్య సంస్థ,నీటి వినియోగదారుల సంస్థ దీనికి,ఉదాహరణలు. అయితే ఈ సవరణ అనంతరం అనేక రాష్ట్రాల్లో విభిన్న రకాల సమాంతర సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి.కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 73వ రాజ్యాంగ సవరణ చట్టంలో పంచాయతీలకు 29,అంశాలను నిర్ధారించడం జరిగింది. మన రాష్ట్రంలో పంచాయితీరాజ్ వ్యవస్థ సామాన్య ప్రజలు రాజకీయాలలో క్రియాశీలకంగా పాల్గొనేందుకు ఒక బలమైన సాధనంగా ఉపయోగపడుతున్నది. మహిళలు,షెడ్యూల్డ్ కులాల,తెగలు, వెనుకబడిన తరగతులకు చట్టబద్ధంగా రాజకీయ ప్రవేశాన్ని కల్పించినందువల్ల ఈ వర్గాల సమస్యలు.చాలా వరకు పరిష్కరించబడుతున్నాయి

**జవాబుదారీ తనం!**

రాష్ట్రంలో మొదట పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ఒకే గొడుగు కింద ఉండ డంతో గ్రామీణాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను పంచాయతీరాజ్ వ్యవస్థ అమలు చేసేది.వివిధ కారణాలతో గ్రామీణాభివృద్ధి విభాగాన్ని పంచాయతీరాజ్ నుంచి వేరుచేసి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది.ఫలితంగా పంచాయతీరాజ్ వ్యవస్థ రాజకీయ అలంకరణగా మిగిలిపోయింది,నిధులు లేకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు కుంటు బడుతున్నాయి.గ్రామీణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన ఇందిరా క్రాంతి పథకం,సాంఘీక భద్రతను చేకూర్చే పెన్షన్లు వంటివి పంచాయతీరాజ్ పరిదిలో లేకపోవడం శోచనీయం.ఎంపీల్యాడ్స్ వంటి పథకాలు కూడా జిల్లా కలెక్టర్ పరిధిలోనే ఉండడం వంటి అనేక అంశాలను పరిశీలిస్తే జిల్లా స్థాయిలోనే పంచాయతీరాజ్ పాలనను అభివృద్ధి కార్యక్ర మాలను వేరుచేసినట్లు కనిపిస్తున్నది.ఇక ప్రభుత్వం మండల స్థాయిలో ఒక రాజకీయ వ్యవస్థను,ప్రభుత్వం యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమే అయినప్పటికీ ఇదే స్థాయిలో సమాంతరంగా మరికొన్ని సంస్థలను కూడా ఏర్పాటు చేయడం వల్ల మండల పరిషత్ అధి కారాలు కూడా తగ్గిపోయాయి. ఉదాహరణకు ఇందిరా క్రాంతి పథకం అమలుకు గాను మండల స్థాయిలో మండల కో ఆర్డినేటర్ నియామకం,మండల సమాఖ్యలు,మహిళా సమాఖ్యలు,వికలాంగుల సమాఖ్యల ఏర్పాటు వంటివి పంచాయితీ రాజ్ వ్యవస్థ పరిధిలో లేవు,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యక్రమాలను మండల, గ్రామ స్థాయిలో అమలు చేయడానికి కాంట్రాక్టు ప్రాతిపదికన ఏర్పాటు చేసిన యంత్రాంగం ఉండటం,ప్రభుత్వధనానికి ఎవరు జవాబుదారీగా ఉన్నారనేది చెప్పాలని స్థానిక ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు.నిర్ణీత కాలంలో ఎన్నికలు జరగకపోవడం వల్ల స్థానిక సంస్థలు. ప్రభుత్వ ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగడం మరో సమస్క పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్ని కలు తప్పనిసరిగా జరగాలి.ఈ నిబంధన కు విరుద్ధంగా ప్రత్యేక అధికారుల పాలనను కొనసాగిస్తుండటం వల్ల ప్రజాస్వామ్య వికేంద్రికరణపై విమర్శలు తలెత్తుతున్నాయి.ప్రజా ప్రతినిధులు లేకపోవడం వల్ల స్థానిక సంస్థలు బలహీనపడుతున్నాయి.ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే నాయకత్వం లేకపోవడం, అధికారులు పని ఒత్తిడి వల్ల గ్రామాల్లో,సమస్యలు,పరిష్కరించలేకపోతున్నారన్న విమర్శలు పెరిగిపోయాయి.

**బలోపేతం అవసరం!.**

పంచాయితీరాజు సమాంతరంగా.ఉన్న సంస్థలు నిజానికి మొత్తం ప్రజలకు ప్రాతినిధ్యం వహించవు. సాగునీటి సంఘాలు కేవలం సాగునీటి సమస్యను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటాయి. అదేవిధంగా స్వయం సహాయక బృందాలు మహిళలకు మాత్రమే అవకాశాన్ని కల్పిస్తాయి. మరికొన్ని సంస్థలు కొంతకాలం మాత్రమే కొనసాగడం,ప్రభుత్వాలు మారినప్పుడల్లా సంస్థలు మారడం, పర్యవేక్షణలోపంతో, జవాబుదారీతనం, విధుల కొరత వంటి కారణాల వల్ల ఈ సమాంతర సంస్థలు పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రత్యామ్నయం అని ఖచ్చితంగా చెప్పలేం.అందువల్ల ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను మరింతబలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.ఇదే సమయంలో సమాంతర సంస్థలకు కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించాలి.పంచాయతీ రాజ్ భావన ఒక మహోన్నత ఆశయ సాధనకు ఉద్దేశించింది.గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు,గ్రామ స్వరాజ్యం సాధించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం కనపడుతుంది.అయితే పంచాయతీరాజ్ వ్యవస్థలోని లోపాలను సంస్కరించి నూతన విధానాలను ప్రవేశపెట్టి ప్రజల సమస్యలకు పరిష్కారాలను చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.దీనికి ఇతర సంస్థల సహకారం తీసుకుంటూనే స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వం,ప్రజాసంఘాలు, ప్రజలంతా కలిసి గ్రామీణాలి.వృద్ధిలో పాలు పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఘనంగా టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు

- కలెక్టరేట్ ఉద్యోగుల విశేష స్పందన
- ముఖ్య అతిథిగా టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 27(నినాదం):** జిల్లాలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ ఉద్యోగు లతో పాటు వివిధ శాఖలకు చెం దిన ఉద్యోగుల నుంచి విశేష స్పం దన లభించింది. ఉద్యోగులుఉత్సా హంగా, అధిక సంఖ్యలో పాల్గొని టీఎన్జీవోస్ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు.ఈ సభ్యత్వ నమో దు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ, బీసీ సంక్షేమ శాఖ, ఎస్.టి సంక్షేమ శాఖ, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (డీడబ్ల్యూఓ), ఎస్.సీ సంక్షేమ శాఖ, ఎస్.సీ కార్పొరేషన్ కార్యాలయం, ఐడీఓసీ ఖమ్మంలో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రీ గుం టుపల్లి శ్రీనివాసరావు హాజరై మా ట్లాడుతూ, ప్రతి ఉద్యోగి తప్పని సరిగా టీఎన్జీవోస్ యూనియన్ సభ్యత్వం తీసుకొని యూనియన్ ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి శ్రీ వెం కన్న , వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. అస్లాం ఖాన్ , పబ్లిసిటీ సెక్రటరీ శ్రీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ నగర శా ఖ అధ్యక్షులు శ్రీ ప్రభాకరాచారి, నగ ర శాఖ ఈసీ మెంబర్ శ్రీ కే. పవన్కు మార్, శ్రీ ఎం.చంద్రశేఖర్ (బీసీ సంక్షేమ శాఖ), శ్రీ నారాయణ రెడ్డి (ఎస్.టి సంక్షేమ శాఖ), శ్రీ వెక్కిరాల శ్రీనివాసరావు , శ్రీ సముద్రాల శ్రీనివాసరావు (ఎస్.సీ సంక్షేమ శాఖ, ఖమ్మం)తో పాటు రాంబాబు, శ్రీనివాస్, నాగార్జున, రవికిరణ్, రాకేష్, శారద, ఫాతిమా, రంగు రమాదేవి తదితర ఉద్యోగులు పాల్గొని ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గోదావరి నదికి ఘనంగా హారతి

**"రామ లక్ష్మణ జానకి జై - బోలో హనుమాన్‌కి జై" నినాదాలతో మార్మోగిన పరివాహక ప్రాంతం**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్27(నినాదం):** శ్రీరామ చంద్రమూర్తి దివ్య సన్నిధానంలో ప్రవహిస్తున్న గోదావరి నది అపారమైన మహిమ కలిగినదని, ఈ నదిలో నిత్యం ఒక కోటి తీర్థాలు కలిసి ప్రవహిస్తాయని పురాణాలు తెలియజేస్తున్నాయని అర్చకులు తెలిపారు. వేదకాలం నుంచే గోదావరి నదిని తల్లి సమానంగా భావిస్తూ, వేదాల్లో నదికి సంబంధించిన అనేక సూక్తులు, ప్రార్థనలు ఉన్నాయని వారు తెలిపారు. 'సూక్తి' అంటే మంచి మాటలు, కష్టాలు కలగనీయకుండా కాపాడమని తల్లిని ప్రార్థించే భావం అందులో ప్రతిఫలిస్తుందని వివరించారు. రామాయణ కాలంలో అరణ్యవాసానికి వచ్చిన సందరరేలో సీతాదేవి కూడా గోదావరి నదిని దేవతగా భావించి, నదిలో లభించే వనరులు మానవ జీవనానికి ఆధారమని పేర్కొన్న సందరాలు ఉన్నాయని అర్చకులు గుర్తు చేశారు. మన జీవనానికి తోడ్పడే ప్రకృతి అంశాలను భగవంతుడిగా భావించి ఆరాధించడం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతగా వారు వివరించారు. ఈ పరంపరలో భాగంగా వేదమంత్రాల ఉచ్ఛారణతో కార్యక్రమాన్ని ప్రారంభించి, శంఖనాదం మధ్య పుష్పాలు సమర్పిస్తూ గోదావరి నదికి ఘనంగా హారతి నిర్వహించారు. గోదావరి హారతి సందరరేగా అర్చకులు నది హారతి ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. ఈ సందరరేగా " లిరామ లక్ష్మణ జానకి జై – బోలో హనుమాన్‌కి జై"లి అనే జయజయధ్వానాలతో గోదావరి పరివాహక ప్రాంతమంతా మారుమోగి, నది తీర ప్రాంతాలు భక్తి భావంతో ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని గోదావరి తల్లికి భక్తిశ్రద్ధలతో హారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , దేవస్థానం ఈఓ దామోదర్ రావు, అధికారులు, భక్తులు పాల్గొని గోదావరి నది హారతి కార్యక్రమాన్ని తిలకించారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగించాలి

- అభివృద్ధి కార్యక్రమాలు చిరకాలం ఉంటాయి
- గుంపెన సొసైటీ మాజీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ
- బీఆర్ఎస్ నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం



**కొత్తగూడెం, డిసెంబర్27(నినాదం):** ప్రజలకు అవసరాలకు అనుగుణంగా పాలన సాగించాలని, చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చిరకాలం ఉంటాయని గుంపెన సొసైటీ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నల్లమోతు వెంకటనారాయణ అన్నారు. మద్దుకూరు వెంకటేశ్వర్లు స్వామి గుడిలో చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచ్ లు, వైస్ సర్పంచ్ లు, వార్డ్ సభ్యులకి పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. తదనంతరం మండల సీనియర్ నాయకులు గుంపెన సొసైటీ మాజి వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుంగారం సర్పంచ్ గుగులోత్ ప్రవీణ్ ప్రకాష్, రేపల్లె వాడ సర్పంచ్ ఇర్పా స్రవంతి, మద్దుకూరు సర్పంచ్ కొడెం క్రిష?వేణి, మద్దుకూరు వైస్ సర్పంచ్ బడికల శ్రవణ్ కుమార్, గుర్రంగూడెం వైస్ సర్పంచ్ శీలం రమేష్ రెడ్డి, దామర చర్ల వైస్ సర్పంచ్ సంగొండి రాఘవులు, బెండాల పాడు వైస్ సర్పంచ్ బానోత్ బాలు, చంద్రుగొండ 2వ వార్డ్ సభ్యులు, బిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు, మద్దుకూరు బిఆర్ఎస్ వార్డ్ సభ్యులకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, జిల్లా నాయకులు మేడ మోహనరావు, భూపతి రమేష్, మాజి జెడ్ పి టి సి కొనకండ్ల వెంకటరెడ్డి, సత్తి నాగేశ్వరావు, ఇస్లావత్ వీరన్న, మార్తి సత్యం, గుగులోత్ శివ, కేలోత్ శ్రీను, బిజెపి మండల అధ్యక్షులు రఘుపతి రావు, మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటీపీ చెప్పండి.. గ్యాస్ సిలిండర్ పొందండి

- గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు కేంద్రం స్ట్రిక్ట్ రూల్
- గ్యాస్ సిలిండర్ బుకింగ్‌లో కొత్త నియమాలు
- బ్లాక్ మార్కెట్ నియంత్రణకు కొత్త మార్గం
- ఈ - కేవైసీ ఖచ్చితంగా చేయించుకోవాలి
- హెచ్‌పి గ్యాస్ పాల్వంచ మేనేజర్ ఆనంతుల లక్ష్మీనారాయణ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్27(నినాదం):** ఇంటి వంటలకు అవసరమైన గ్యాస్ సిలిండర్ వాడుతున్నవారందరికీ ఒక ముఖ్యమైన అప్‌డేట్ వచ్చిందని హెచ్‌పి గ్యాస్ పాల్వంచ మేనేజర్ ఆనంతుల లక్ష్మీనారాయణ తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలు ఆయన మాటల్లోనే.. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర?యంతో, సిలిం డర్ డెలివరీకి ఓ.టీ.పీ./డి.ఏ.సి. తప్పనిసరి అయింది. ఈ నియమాన్ని పాటించకపోతే, మీ బుకింగ్ రద్దు చేసేసి, చెల్లించిన డబ్బు తిరిగి ఇవ్వకపోవచ్చు. ముఖ్యంగా, సబ్సిడీ పొందాలంటే ఈ ప్రక్రియలో ఎట్టి పొరపాటూ చేయకూడదు. 2025 డిసెంబర్ 20 నుంచి దేశవ్యాప్తంగా ఈ నియమాలు ఖర్చిత్తుగా అమలులోకి వచ్చాయి. ఇది సరఫరాలో మోసాలను అరికట్టడానికి, పారదర్శకతను పెంచడానికి ఉపయోగ పడుతుంది.

**ఎందుకు ఈ ఓటీపీ విధానం తప్పనిసరి..?**

గత కొన్ని సంవత్సరాలుగా గ్యాస్ సిలిండర్ల పంపిణీలో అక్రమాలు, దుర్వినియోగాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పిఎంయూఐ) కింద ఇచ్చే సబ్సిడీలు తప్పించుకోవడం, బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు ఇలాంటి సమస్యలు తగ్గించాలని కేంద్రం ఈ విధానాన్ని బలోపేతం చేసింది. ఇప్పుడు, సిలిండర్ బుక్ చేసిన తర్వాత మీ రిజిస్టర్డ్ మొబైల్‌కు వచ్చే 4-అంకల ఓటీపీని డెలివరీ సిబ్బందికి చెప్పాలి. వారు తమ యాప్‌లో దాన్ని ఎంటర్ చేసి ధృవీకరిస్తారు, ఇది జరిగితేనే సిలిండర్ అందిస్తారు. లేకపోతే, డెలివరీ ఆగిపోతుంది. ఒకవేళ మీరూ ముందే ఆన్లైన్ లో చెల్లింపు చేసినచో మీ చెల్లింపు మొత్తం వృథా అవుతుంది. ఇంకా, ఈ సంవత్సరం నుంచి ఈ-కేవైసీ (ఈ-కేవైసి) కూడా తప్పనిసరి. మీ ఆధార్ కార్డ్‌ను లింక్ చేసి, బయోమెట్రిక్ ధృవీకరణ చేయాలి. దీని ద్వారా మీ డేటా సరైనదేనా అని చెక్ చేస్తారు. మీరు ఇంకా చేయకపోతే, ఆన్‌లైన్ బుకింగ్ బ్లాక్ అవుతుంది.

**సిలిండర్ బుక్ చేసే సులభమైన మార్గాలు ?**

గ్యాస్ సిలిండర్ బుక్ చేయడం ఇప్పుడు చాలా సులభం. మీరు స్మార్ట్‌ఫోన్ వాడుతున్నా, బేసిక్ ఫోన్ వాడుతున్నా – ఏ పద్ధతి అయినా పని చేస్తుంది. ముఖ్య గ్యాస్ కంపెనీల వారీగా మిస్డ్ కాల్ నంబర్లు ఇలా ఉన్నాయి: హిందుస్తాన్ పెట్రోలియం (హెచ్.పి గ్యాస్): 9493602222కు మిస్డ్ కాల్ ఇవ్వండి. బుక్ చేసిన వెంటనే మీ మొబైల్‌కు కన్మర్మేషన్ మెసేజ్ వస్తుంది, అందులో ఓటీపీ (డి.ఏ.సి.) కూడా ఉంటుంది. డెలివరీ సమయంలో దాన్ని డెలివేరి బాయ్ కు షేర్ చేయండి. ఇతర ఆప్షన్లు: వాట్సాప్ (కంపెనీ నంబర్‌కు 'రిఫిల్' పంపండి), మైఎల్పీజీ.ఇన్ వెబ్‌సైట్ లేదా యాప్ ఉపయోగించండి.

**రాయితీ, రాష్ట్ర స్కీమ్‌లు – మరిన్ని ప్రయోజనాలు?**

కేంద్రంలో పిఎంయూఐ కింద బిపిఎల్ కుటుంబాలకు 14.2 కేజీ సిలిండర్‌కు 300 రూపాయల సబ్సిడీ ఇస్తున్నారు, సంవత్సరానికి 9 రిఫిల్స్ వరకు. తెలంగాణలో మహాలక్ష్మి స్కీమ్ : సిలిండర్‌ను 500 రూపాయలకు కొనుగోలు చేసుకోవచ్చు. ఇది మహిళా సాధికారతకు భారీ ఊరట.

**ఈ నియమాలు పాటించడం ఎందుకు ముఖ్యం ?**

ఈ మార్పులు మీ సౌకర్యానికి మాత్రమే కాదు, మొత్తం వ్యవస్థకు కూడా లాభదాయకం. మోసాలు తగ్గుతాయి, సరైన వారికి సబ్సిడీ చేరుతుంది. ఇప్పటికే చాలా మంది ఓటీపీ వాడుతున్నారు, కానీ అవగాహన పెంచాలి. మీ గ్యాస్ ఏజెన్సీలో లేదా ఆన్‌లైన్‌లో ఈ-కేవైసి పూర్తి చేసుకోండి, ఇది పూర్తిగా ఉచితం. గ్యాస్ సిలిండర్ వాడుతున్న ప్రతి కుటుంబం ఈ రూల్స్‌ను పాటిస్తే, మీరు మాత్రమే కాకుండా, సమాజం మొత్తంకు ప్రయోజనపడుతుంది.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 28 డిసెంబర్ 2025


## అద్భుత అలంకరణ లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి



**అల్వాల్, డిసెంబర్ 27 (నినాదం):** ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని అలంకార ప్రియుడు, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరునికి శనివారం అదుతే అలంకరణ చేసిన ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వెంకట రమణ చార్యులు. ఆనంద్ బాగ్ వేంకటేశ్వర ఆలయాన్ని అలంకారాలకు నిలయమైన ఆలయంగా భక్తులు చెప్పుకునే విధంగా స్వామివారికి అలంకారాలు నిర్వహిస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వెంకట రమణా చార్యులు. శనివారం సందర్భంగా పెద్దఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామివారిని రోజు ఏదో ఒక అలంకారంలో దర్శించుకుంటూ మైమరిచిపోతున్నామని అన్నారు. ఇంతటి అదుతే అలంకారాలు చేస్తున్న అలంకార బ్రహ్మ, ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వెంకట రమణా చార్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి, అర్చకులు తులసి వెంకటర మణ చార్యులు, ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబ ృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ సర్కిల్‌కు నూతన డిప్యూటీ కమిషనర్‌గా వాణి రెడ్డి



**కీసర, డిసెంబర్ 27, (నినాదం):** నాగారం, ఘట్‌కేసర్ సర్కిల్‌కు నూతన డిప్యూటీ కమిషనర్‌గా వాణి రెడ్డి శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు సంబంధిత ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం వాణి రెడ్డి మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్టసువ్యవస్థల పటిష్టతకు కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ స్పందన ఉండే విధంగా పనిచేస్తామని అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్‌ను శాంతియుతంగా, సురక్షితంగా తీర్చిదిద్దేందుకు సమిష్టి క ృషి చేస్తామని పేర్కొన్నారు.

## కొండూరు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పాక్స్ సీఈవోలు




**సుల్తానాబాద్, డిసెంబర్ 26(నినాదం):** ఉమ్మడి జిల్లా కరీంనగర్ డిసిసిబి చైర్మన్ గా విశిష్ట సేవలు అందించిన కొండూరు రవీందర్ రావు ఆ త్మీయ సన్మాన కార్యక్రమానికి సుల్తానాబాద్, సు ద్దాల, చిన్నకల్వల పాక్స్ సీఈవోలు బూర్గు సంతో ష్, సతీష్, వల్ల కొండ రమేష్ లు పాల్గొని పెద్దపల్లి జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు.

## మాజీ ఎమ్మెల్యే విటల్ రెడ్డి కూతురి మరణం పట్ల మంత్రి జూపల్లి సంతాపం



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 27.(నినాదం):** మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కూతురు మరణం పట్ల మంత్రి జూపల్లి క ృషా?రావు సంతాపం ప్రకటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ముథోల్ నియోజకవర్గ సర్పంచుల సమ్మేళనం, సన్మాన కార్యక్రమాన్ని రద్దు చేశారు. సభలో సంతాపం వ్యక్తం చేసి, మౌనం పాటించారు.

## జి.పి. భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి..!

**పాలేరు డిసెంబర్ 27 ( నినాదం)** అభివ ృద్ధి పనులలో వేగం పెంచి అజయ్ తండాను మండలంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గ ృహ నిర్మాణ,శాఖల,మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం నేలకొండపల్లి మండలం అజయ్ తండాలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ,అజయ్ తండా గ్రామం అభివ ృద్ధిలో మరో కీలక అడుగు పడిందని, 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించుకున్న గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభించడం,చాలా సంతోషంగా ఉందని అన్నారు.గ్రామపంచాయతీలలో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.నూతనంగా ఎంపికైన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకమైన పాలన అందించాలని మంత్రి సూచించారు.కొత్త భవనం వచ్చింది,ఇకనుండి గ్రామ పాలన కూడా ప్రజలకు చేరువగా ఉండాలని, అభివ ృద్ధి పనులలో వేగం పెంచి అజయ్ తండాను మండలంలోనే మేటిగా తీర్చిదిద్దాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు.ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని,పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా,నూతన రేషన్ కార్డుల జారీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తుందని,రాబోయే 3 సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పేదలు ఆత్మగౌరవంగా భావించే సొంతింటి కలలను నెరవేర్చే దిశగా ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు రెగ్యులర్ గా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు,ఖమ్మం ఆరీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ,మహేష్ బాబు, అజయ్ తాండ సర్పంచ్ తేజావత్ శివాజీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జీవో 252 వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల ఆందోళన



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 27 (నినాదం):** జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 ను వెంటనే సవరించాలని పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజే హెచ్ 143 జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు.అనంతరం ఆడిషినల్ కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టి.యు.డ. బ్ల్యూ.జే హెచ్-143 టెంజూ జిల్లా అధ్యక్షుడు కొట్టె సధానందం, టియుడబ్ల్యూజే హెచ్-143 ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంకరి ప్రకాష్, నాయకులు ఎర్రోజు వేణు లు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో 23వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా,కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని.ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా,మండలస్థాయిలో మాత్ర మే కార్డులివ్వాలని నిర్వహించడం దారుణమన్నారు. గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టు లకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో. అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలో చించాలని కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండల స్థాయిరిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని,కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు.ఇది వరకు పట్టణ ప్రాంతాలు,మండలాల్లో 50వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు.కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు.కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు.ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులుఇచ్చేవారని,ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని,కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు,లెటర్ హెడ్స్ పై' అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ'అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు.ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని,మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి,ఈ జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే హెచ్-143 టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దసాని సమ్మయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్,జిల్లా నాయకులు తిర్రి తిరుపతి గౌడ్,కీర్తి రమేష్, దొమ్మటి రాజేష్,ఎన్ది తివారి, అర్కుటి మల్లేష్ యాదవ్,చిలపు కిషన్, కొయ్యడ తిరుపతి,తూర్పాటి శ్రీనివాస్,దుర్గం లక్ష్మణ్,తిర్రి సుధాకర్ గౌడ్, మార్వాక అంజి,డీఎల్ఎన్ చారీతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కోల్ కారిడార్ రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలి



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 27,(నినాదం):** కోల్ కారిడర్ రోడ్డులో గుంతలు, ఇరుకు మూలంగా డ్యూటీకి వెళ్లి వచ్చే కార్మికులకు, సాధారణ ప్రజానికం ప్రమాదలకు గూరవుతున్నారని,తక్షణమే మరమ్మతులు చేపట్టాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అర్జీ-2 ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం యూనియన్ నాయకులతో కలిసి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. కోల్ కారిడర్ మార్గంలో రోడ్డు మొత్తం గుంతలమయం అయిందని, దానికి తోడుగా ఇరుగా ఉంటడం వల్లన డ్యూటీలకు వెళ్ళివచ్చే కార్మికులతో పాటు సాధారణ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని,తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే కాలనీలోని ఇంటర్నల్ రోడ్స్ సైతం సరిగ్గా లేవని కార్మిక కుటుంబాలు అవస్థలు పడుతున్నారని అన్నారు. తక్షణమే యాజమాన్యం స్పందించి కోల్ కారిడర్ రోడ్డుకు మరమ్మతులతో పాటు రోడ్డుకు ఇరువైపులా విస్తరించాలని, కాలనీలోని ఇంటర్నల్ రోడ్స్ సైతం మరమ్మతులు చేయాలని వినతి పత్రంలో కోరారు.వినతి పత్రం అందించిన వారిలో ఐ.సత్యం, బేతి చంద్రయ్య, మార్కు నరేష్ తదితరులు ఉన్నారు.

## ఓసీపీ-1లో జిఎం దంపతులకు ఆత్మీయ సన్మానం




**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 27,(నినాదం):** సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-1లో శనివారం ఏరియా జీయం దంపతులను ఉద్యోగులు సన్మానించారు.ఈ మేరకు ప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం రీజియన్-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు, సేవా అధ్యక్షురాలు శలివేణి సుధాకర రావులను ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, అన్ని విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు పూలమాలలతో సత్కారించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ఓసీపి-1 ఉపరితల గని సింగరేణిలోనే మొట్ట మొదటి ఉపరితల గని అని, ఉద్యోగులందరూ మంచి క్రమ శిక్షణ, మంచి నైపుణ్యం కలిగిన వారని, అందరు కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని, సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి క ృషి చేయాలని అన్నారు. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాసాధనలో నాకు సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజినీర్ ఉదయ్ భాస్కర్, ఇంచార్జ్ మేనేజర్ రమేష్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు దుగ్యాల తిరుపతి రావు, గడ్డం తిరుపతి, అధికారుల సంఘం ప్రతినిధి బి. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బహుమతులు అందజేత




**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 27,(నినాదం):** బొగ్గు నాణ్యత వారోత్సవాల్లో భాగంగా అర్జీ-3 ఏరియా అండ్ అడ్రియాలా ప్రాజెక్టు ఏరియా పరిధిలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్స్, సీహెచ్ పి ఉద్యోగులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలు, స్లోగన్స్ కంపిటిషన్స్ లో గెలుపొందిన విజేతలకు ప్రైజులు అందజేశారు. శనివారం ఓసీపీ-1 ప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వ్యాసరచన పోటీల్లో ఫస్ట్, సెకండ్ ప్రైజెస్ సాధించిన, స్లోగన్స్ లో సెకండ్ ప్లేస్ సాధించిన ఉద్యోగులు మేక వేదప్రియ(బదిలీ వర్కర్), ఓ.రామక ృషా?(జూనియర్ అసిస్టెంట్), కొలిపాక ప్రవళిక(జనరల్ అసిస్టెంట్)లకు ఏరియా జీఎం నరేంద్ర సుధాకర్ రావు, సేవా అధ్యక్షురాలు అలివేణి చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాటింగ్, ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, ఇంచార్జ్ మేనేజర్ రమేష్ లతో పాటు వివిధ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ





**మల్హర్, డిసెంబర్ 27(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో విజ్జగిరి రాజు స్వామి18వ సారి అయ్యప్పస్వామి మాల దరించి తన స్వగ ృహంలో పడిపూజ ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. దైవ కార్యక్రమంలో.మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య , ఉప్ప సర్పంచ్ అవిరినేని పురుషోత్తం రావు. మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు,మాజీ ఎంపిటిసి అవిర్నేని ప్రకాష్, రావు, వార్డ్ సభ్యులు బొమ్మ కంటి మధు, లింగన్నపేట రమేష్, పాల్గొన్నారు ఈ సందర్భంగా.. విజయగిరి రాజు, 18 వ మాలధారణం సందర్భంగా పడిపూజ అర్చకులు నాగరాజు చేతుల మీదిగా ఘనంగా పూజ నిర్వహించారు భజన కీర్తనలు భజన పాటలతో మహిళా లతో అయ్యప్ప స్వాముల తో మారు మోగింది, అదేవిధంగా మంథని నుండి శబరిమల వరకు కాలినడకన మహాపాద యాత్రను విజయవంతంగా ముగించుకొని తిరిగి వచ్చిన లింగన్నపేట హరి కిషన్ స్వామిని శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది, వారి వెంట గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...


## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

**జగిత్యాల, డిసెంబర్ 27 నినాదం :** విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉద్దేశ్యంతో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించినట్లు కస్తూర్బా ప్రత్యేక అధికారి శోభారాణి అన్నారు. శనివారం రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాల,కళాశాల స్థాయిలో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు.విద్యార్థులకు క్రమశిక్షణ,బాధ్యతలు,పరిచయాలు తెలిపేందుకు స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు ఎంతో దోహదపడతాయన్నారు.ఎన్నికలు హెడ్ గర్ల్,డి ప్యూటీ హెడ్ గర్ల్,స్పోర్ట్స్ కెప్టెన్,స్పోర్ట్స్ వైస్ కెప్టెన్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల మెప్పు పొందేలా పనిచేసి

## ఆదర్శంగా నిలవాలి


- -నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- -విధిగా గ్రామ సభలు నిర్వహించాలి
- -ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించాలి
- -ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- -ప్రజా సేవతోనే మంచి గుర్తింపు.. సర్పంచులకు మంత్రి జూపల్లి కృష్ణారావు దిశ నిర్దేశం



**నిర్మల్ ప్రతినిధి. (నిర్మల్ . ఖానాపూర్, ముథోల్,) డిసెంబర్ 27: (నినాదం):**నూతనంగా ఎన్నికైన సర్పంచులు రాజకీయాన్ని పక్కన పెట్టి, ప్రజా సేవనే పరమావధిగా భావించి పనిచేయాలి అని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి క ృషా?రావు పిలుపునిచ్చారు. నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో మంత్రి జూపల్లి క ృషా?రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సర్పంచులను శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. వారి బాధ్యతలను గుర్తు చేస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ప్రజలు మీపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి. కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలి. అప్పుడే మీరు ప్రజా సేవలో మంచి పేరు తెచ్చుకోగలరు అని మంత్రి దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో పారదర్శక పాలన అందించడంలో గ్రామ సభల ప్రాముఖ్యతను మంత్రి వివరించారు. ప్రతి గ్రామంలో విధిగా గ్రామ సభలు నిర్వహించాలని, అభివ ృద్ధి ప్రణాళికల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. గ్రామాభివ ృద్ధికి సంబంధించిన నిర?యాలు ప్రజల ముందే జరగాలని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టబోతోంది. ఈ పథకాల గురించి సర్పంచులు ప్రజలకు క్షుణ?ంగా వివరించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చూడాలి అని మంత్రి కోరారు. ప్రజల మెప్పు పొందేలా పనిచేసి, ప్రతి సర్పంచ్ ఒక ఆదర్శ నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు.గ్రామ పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభంజనం**

ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించిందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని మొత్తం 1551 స్థానాల్లో పార్టీల వారీగా గెలుచుకున్న వివరాలను వెల్లడించారు:్ణ కాంగ్రెస్: 820 స్థానాలు (విజయకేతనం)్ణ బీఆర్ఎస్: 343 స్థానాల్ను బీజేపీ: 269 స్థానాల్ను స్వతంత్రులు: సుమారు 110 స్థానాల్లో విజయం సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ముఖ్య నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 28 డిసెంబర్ 2025


## నెరవేరని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే**

**- అధికార పార్టీ నాయకులకు పాలన చేయడం చేతకాదు...**

**-బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు**



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 27(నినాదం):** తెలంగాణలో మార్పు మొదలైంది.కాంగ్రెస్ పార్టీ పైన తెలంగాణ అంతటాతిరుగుబాటు ప్రారంభమైనదని ప్రజలందరూ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రెండేళ్లలో రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావుఅన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు సోనియా గాంధీ,ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీల పైన,దేవుళ్ల పైన ఒట్లు పెట్టి మరీ రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశారన్నారు.కేసీఆర్ కాలు బయట పెట్టగానే కొన్ని జంతువులు మొరుగుతు న్నాయి.ఒక్క మీడియా సమావేశానికే వణికిపోతున్నారు. తెలం గాణ తెచ్చిన నాయకుడినిపట్టుకొని అడ్డగో లుగా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డిని అన్ని భాషల్లోతిట్టగలిగే శక్తి నాకు ఉన్నది. తెలుగు,హిందీ, ఇంగ్లీష్..అవసరమైతే గిరిజనభాష నేర్చుకొని మరీ బుద్ధి చెప్పగలిగే శక్తి మాకు ఉన్నది. కానీముఖ్యమంత్రి అనే పదవికి గౌరవం ఇచ్చి ఓపిక పడుతున్నాం. నేను గుంటూ రులోచదువుకోవడం తప్పు అంటు న్నారు. మరి రేవంత్ రెడ్డి భీమవరం నుంచి అల్లుడిని తెచ్చుకుంటే అది ఒప్పెలా అవుతుంది నువ్వు మా కుటుం బ సభ్యులను అనేక రకాలుగా దూషిం చినా, రేవంత్ రెడ్డి భార్య గురించి, కూతురు గురించి మేముమాట్లాడటం లేదు.. సంస్కారంగా ఉంటున్నాం. రేవంత్ రెడ్డికి పని చేతగాక రోజుకోక మిషన్, స్కామ్, కేసు అంటూ టైం పాస్ చేస్తున్నాడు. ఫార్ములా - ఈ,కమిషన్లు, ఫోన్ ట్యాపింగ్ అంటూ పాలనను పక్కన పెట్టాడు. బంగారు పళ్లెంలో రాష్ట్రం అప్పగిస్తే నడపడం చేతకావడం లేదు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేయడం ఆపి, వెంటనే హామీల అమలు పైన దృష్టి పెట్టాలి. తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అదుతేమైన విజయం సాధించింది.అధికార పార్టీ అరాచకాలను, అక్రమాలను తట్టుకొని మరీ భారీ సంఖ్యలో గ్రామపంచాయతీల్లో సర్పంచు లుగా మన పార్టీ నేతలు గెలిచారు. వరంగల్ జిల్లాకు చెందిన కడియం శ్రీహరి వంటి పెద్ద నాయకులు అధికార పార్టీ ప్రలోభాలకు లోనైపార్టీ వీడి పారిపోతే, గ్రామ గ్రామాన ఉన్న పార్టీ నేతలు నిలబడి కొట్లాడిగెలిచారు. అలాంటి ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ తరఫున కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.మన పార్టీ తర ఫున గెలిచిన సర్పంచుల పైన కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి చేస్తుంది.కానీ రాజ్యాంగ బద్ధంగా గ్రామ పంచాయతీలకు ఉన్న అధికారాలను తెలుసుకొని,కాంగ్రెస్ ప్రలోభాలకు తలవొగ్గకుండా గ్రామాల కు మంచిచేసే అవకాశం మనకు ఉన్నదన్న విషయాన్ని సర్పంచులు గుర్తించాలి. తండాలనుగ్రామ పంచా యతీలు చేసి అభివృద్ధి చేసింది కేసీఆర్.ఒకప్పుడు తాగునీటి కోసం కిలోమీటర్ల కొద్దీ నడిచి వెళ్లే పరిస్థితి ఉండేది.. అటువంటి గ్రామాలను ఆద ర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాం. దేశంలో 3 శాతం జనాభా లేని తెలం గాణకు 30 శాతం కేంద్ర ప్రభుత్వ అవార్డులు వచ్చాయి. గెలిచిన సర్పంచులను బెదిరిస్తారు.కానీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బసొత్తు కాదు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎలాగో, గ్రామానికి సర్పంచ్ అలాగే కేంద్రం విడుదల చేసే నిధులలో 75 శాతం గ్రామ పంచాయతీకే నేరుగా వస్తాయి.రెండేళ్ల కాంగ్రెస్ హయాంలో గ్రామాలు అధ్వా న్నంగా తయారయ్యాయి. మిగతాగ్రా మాల సర్పంచులకు ఆదర్శంగా ఉండే లా బీఆర్ఎస్ సర్పంచుల గ్రామాల్లో అభివృద్ధి జరగాలి.ఒకవేళ కాంగ్రెస్ పార్టీ బలవంతంగా మన పార్టీ సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తే, వాటిని ఎదుర్కొ నేందుకు ప్రతి జిల్లాలో త్వరలోశిక్షణ కార్యక్రమాలతో పాటు ఒక 'లీగల్ సెల్'ను కూడా ఏర్పాటు చేస్తాం.ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో లీగ్ మ్యాచ్ రూపంలో అదుతేమైన విజయం సాధిం చిన మనం, రానున్న మున్సిపల్,జడ్పీటీసీ, ఎంపీటీస సెమీఫైనల్స్‌లో గెలిచి, భవిష్యత్తులో అసెంబ్లీ, పార్లమెంట్ అనే ఫైనల్ ఎన్నికల్లో మన పార్టీని గెలిపించుకొని కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేసు కుందాం అన్నారు.లగచర్లలో గిరిజన ఆడబిడ్డల పైన కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచకాలకు అండగా మహబూబా బాద్‌లో నిర్వహించిన భారీ సమావేశం తర్వాతనే లగచర్ల భూముల విషయం లో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. మహబూ బాబాద్ లాంటి మారుమూల జిల్లా కేంద్రంలోనూ మెడికల్ కాలేజీని, జిల్లా ఆసుపత్రిని ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది.నూకల రామచం ద్రారెడ్డి విగ్రహాన్ని పెట్టాలని నిర్ణయం తీసుకున్నది కేసీఆర్.రామచంద్రారెడ్డిని కాంగ్రెస్ పార్టీ మరిచిపోయింది. ఎక్కడ రామచంద్రారెడ్డి.. ఎక్కడ రేవంత్ రెడ్డి! ఢిల్లీకి డబ్బు సంచులు ఇచ్చే వాళ్లు ముఖ్యమంత్రి అయ్యారు.రానున్న అన్ని ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాన్నారు.తెలంగాణలో మార్పు మొదలైంది.

## నేడు జిల్లా స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీలు

**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం):**
జాతీయ గణిత దినోత్సవము సందర్భముగా జిల్లా విద్యాశాఖాధికారి, కరీంనగర్ ఆదేశముల మేరకు తెలంగాణ గణిత ఫోరం. జిల్లా విభాగం, జిల్లాలో గల 16 మండలాలలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు (ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున) మండల స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీని ఈ నెల 20న, నిర్వహించడం జరిగినది. ఇట్టి గణిత ప్రతిభా పాటవ పోటీ ద్వారా ప్రతి మండలము నుండి ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల తెలుగు, ఆంగ్ల మాధ్యమముల నుండి ప్రథమ,ద్వితీయ, తృతీయు లుగా నిలచిన ముగ్గురు, కేజీబీవీ, ఎంజెపి, అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ నుండి ముగ్గురు విద్యార్థులకు జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీకి ఎంపిక చేసినారు . అట్టి విద్యార్థులకు తెలుగు, ఆంగ్లము మాధ్యమాలలో (ఆదివారము) రోజున జిల్లా స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీ బ్లూ బెల్స్ పాఠశాల కరీంనగర్ యందు నిర్వహించడం జరుగుతుంది. కాగా ఉర్దూ మాధ్యమము వారికి నేరుగా ప్రతి పాఠశాల నుండి ముగ్గురు, విద్యార్థుల చొప్పున జిల్లా స్థాయి పోటీకి హాజరు కావలసినదిగా ఆయా మండల బాధ్యులను కోరనైనది. కావున విద్యార్థులను డిసెంబర్ 28న, పాఠశాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.ఈ పోటీలో జిల్లా స్థాయిలో మాధ్యమాల వారీగా, వర్గీకరించిన పాఠశాలల విధంగా ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలలో నిల్చిన విద్యార్థులకు జనవరి 4న సిద్దిపేట జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీకి పంపడం జరుగుతుంది. ఈ సందర్భేగా గణిత ఉపాధ్యాయులకు కూడా గణితం పై ఆదివారం రోజున శిక్షణ కార్యక్రమం ఉంటుంది కావున ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా బ్లూ బెల్స్ పాఠశాల,కరీంనగర్ నందు హాజరు కావాల్సిందిగా జిల్లా గణిత ఫోరం కార్యవర్గం కోరుచున్నారు.

## మాడ్రన్ కబడ్డీలో దూసుకుపోతున్న కరీంనగర్ జిల్లా జట్టు

**-రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన**

**-జట్టుకు ఉత్తేజాన్నిస్తున్న జిల్లా అధ్యక్షుడు సంపత్ రావు**



**జమ్మికుంట డిసెంబర్ 27 (నినాదం):**
ఖమ్మం జిల్లా కామేపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న మోడ్రన్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీల్లో రెండవ రోజు లీగ్ దశలో కరీంనగర్ జిల్లా జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి ప్రత్యర్థులను చిత్తు చేసింది.మొదటిమ్యాచ్ లో సంగారెడ్డి జిల్లా జట్టు 22 పాయింట్లు సాధించగా కరీంనగర్ జిల్లా జట్టు 70 పాయింట్ల తో ఘన విజయం సాధించింది. రెండవ మ్యాచ్ లో వరంగల్ జిల్లా జట్టు 26 పాయింట్లు సాధించగా కరీంనగర్ జిల్లా జట్టు 47 పాయింట్ల తో విజయం సాధించారు.కరీంనగర్ జిల్లా జట్టును అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు దగ్గరుండి ఉత్తేజ పరిచాడు.అనంతరం సంపత్ రావు మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన రెండు మ్యాచ్ ల్లో జిల్లా జట్టు సభ్యులు కలిసికట్టుగా ఆడి అదుతే విజయాలు సాధించారని కొనియాడారు.రాబోయే మ్యాచ్ లల్లో కూడా ఇదే రకమైన ప్రతిభను కనబరుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అదుతే ప్రతిభ కనబరిచిన కరీంనగర్ జిల్లా జట్టు క్రీడాకారులను మోడ్రన్ కబడ్డీ ఫౌండర్ కోటం రాంరెడ్డి,జిల్లా అధ్యక్షుడు సంపత్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తో పాటు కార్యదర్శి మావునూరి అంజయ్య, ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మాడ గౌతంరెడ్డి ఉన్నారు.

## సహకార ఉద్యమానికి 20 ఏళ్ల సేవలు

**-కొండూరు రవీందర్ రావుకు ఘన సన్మానం**

**-తరలివచ్చిన రాజకీయ, ప్రజాప్రతినిధులు**




**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం):**
కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకింగ్ చరిత్రలో ఒక సువరా?ధ్యాయంగా నిలిచిన సందర్భేగా, 20 సంవత్సరాలకు పైగా కరీంనగర్ డీసీసీబీ చైర్మన్‌గా సుదీర సేవలు అందించిన కొండూరు రవీందర్ రావు శనివారం రోజున, కరీంనగర్ పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మల్కాజిగిరి ఎంపీ మాజీ మంత్రి ఈటెల రాజేందర్, ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేలు సతీష్ బాబు, సుంకే రవిశంకర్, పుట్టామధు, జీవన్ రెడ్డి, రసమయి బాలకిషన్, ఆరెపల్లి మోహన్ ,వేములవాడ బీఆర్ఎస్ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహ రావు, కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, సహకార సంఘాల నాయకులు, బ్యాంకు డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భేగా మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంపీ ఈటెల రాజేందర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, కొండూరు రవీందర్ రావు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కరీంనగర్ డీసీసీబీని నష్టాల నుంచి లాభాల దిశగా నడిపించిన తీరును కొనియాడారు. పారదర్శక పాలన, క్రమశిక్షణతో కూడిన బ్యాంకింగ్ విధానం, రైతు కేంద్రిత నిర?యాలు, సహకార సంఘాల బలోపేతానికి ఆయన చేసిన కృషి జిల్లాకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.ప్రత్యేకంగా రైతులకు సులభంగా రుణాలు అందుబాటులోకి తేవడం, సహకార సంఘాల విస్తరణ, బ్యాంకు ఆర్థిక స్థిరత్వం పెంపుదల వంటి అంశాల్లో రవీందర్ రావు గారు చూపిన దూరదృష్టి వల్లే కరీంనగర్ డీసీసీబీ దేశంలోనే ఒక మోడల్ బ్యాంక్‌గా ఎదిగిందని సన్మానానికి విచ్చేసిన నాయకులు అభిప్రాయపడ్డారు. ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, సహకార బ్యాంకింగ్ రంగానికి కొండూరు రవీందర్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అనుభవం, కృషి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని కరీంనగర్ డిసిసిబి కి ఏనలేని సేవలు అందించినందుకు రవీందర్ రావుతో పాటు డైరెక్టర్లు అందరికి కృత్జతలు తెలిపారు.ఈ సందర్భేగా అతిథులందరు కొండూరు రవీందర్ రావు ను శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.ఇంతటి గొప్ప సన్మాన కార్యక్రమంలో తనపై చూపిన అపారమైన ప్రేమాభిమానాలపై కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ,, ఇదంతా తన ఒక్కడి కృషి ఫలితం మాత్రమే కాదని, సహకార ఉద్యమానికి జీవితాంతం అంకితంగా పనిచేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆత్మీయ సన్మానం సహకార చరిత్ర లో నిలిచిపోతుంది.

## విద్యార్థుల పక్షాన పోరాటం చేసేది ఏఐఎస్ఎఫ్

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు**



**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం):**
దేశంలో స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని నేడు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నయాని పేద మధ్యతగతి వర్గాల విద్యార్థులు చదువుకోవడం భారంగ ఉందని పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని సమస్యల పరిష్కారానికి విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష? పిలుపునిచ్చారు ఈరోజు జమ్మికుంట మండల కేంద్రము లో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భేగా లద్దునూరి విష్ణు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు అక్షరాలతో విద్య వ్యాపారం చేస్తున్నారని విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతూ వారు చేసే దోపిడీకి సహకరిస్తున్నారని వేలాది రూపాయలు వసూలు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు మూడు సంవత్సరాలని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయంగా మారాయని సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు చలికాలం కాబట్టి చలి తీవ్రత ఎక్కువగా ఉంది కావున విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేయాలని , ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా భోజనం పెట్టాలని పెంచిన ఆర్టీసీ బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా విద్యార్థుల పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తోందని విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని విష? పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు %వీణ% అజీమ్ మండల సహాయ కార్యదర్శి అవినాష్, మండల నాయకులు జగదీష్, జీవన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పొంచిన ప్రమాదం



**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం):**
జమ్మికుంట మండల పరిధిలోని పాపక్కపల్లి గ్రామం నుంచి రాచపల్లి వెళ్లే మార్గంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ విపరీతమైన గడ్డి పెరగడంతో ముప్పు పొంచి ఉందని రైతులు కొందరు చెబుతున్నారు. అసలు ట్రాన్స్‌ఫార్మర్లు కనిపించనంతగా గడ్డి పెరిగే అవకాశం ఉందని, వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ గడ్డి తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గడ్డి మొత్తం కప్పి వేసి ఉండటంతో ఏవైనా ఓల్టేజీ సమస్యలు వచ్చే అవకాశాలుంటాయని, అక్కడ చెట్లు పొదల వల్ల మరుగు ఏర్పడి సర్పాలు రావచ్చని గ్రామస్తులు చెబుతున్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఉన్న గడ్డిని తొలగించాలని కోరుతున్నారు.

## బోర్ ప్రారంభించిన బీజేపీ నాయకులు



**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం)**
కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో లో విద్యార్థులు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని , ఇటీవల స్థానిక బిజెపి నాయకులు సమస్యను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. బండి సంజయ్ వెంటనే స్పందించి బోర్ వేయించారు. అట్టి బోర్ కి శనివారం రోజున మోటార్ బిగించి, ప్రారంభించారు. . ఈ సందర్భేగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు , గ్రామస్తులు కేంద్రమంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఆనందం ,బిజెపి మాజీ మండల అధ్యక్షులు కడార్ల.రతన్ కుమార్, నాయకులు గుజ్జ దావా సతీష్, గుండా సిద్దు, మిట్ట వంశీ, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ



**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం) :**
జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్ రాజకుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ గరిగంటి శ్రీధర్ నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న దాదాపు 400 గొర్రెల తోపాటు వంద మేకలకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భేగా సర్పంచ్ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పశువులకు మేకలకు సరైన సమయంలో మందులు వాడకపోవడం తో తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ మందులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర తిరుపతి, జేఈవో రాజు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అధికారులపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం



**దమ్మపేట, డిసెంబర్ 27(నినాదం):**
మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల అభివృద్ధిలో భాగంగా పూసుకుంట గ్రామంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటనలో డుమ్మా కొట్టిన అధికారులపై మంత్రి తుమ్మల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గ్రామ పర్యటన అనంతరం గ్రామాల అభివృద్ధి పై పలు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం లో అటవీ శాఖ అధికారుల హాజరుకాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి స్థాయిలో నేను వస్తే ప్రోటో కాల్ పాటించకుండా ఒక్క బీట్ ఆఫీసర్ తప్ప మిగతా అధికారులు లేకపోవడం తో మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వచ్చిన అధికారులు రారా అంటు అధికారుల తీరును తప్పుపట్టారు. బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి దారిన పడుతుందని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అయన హెచ్చరించారు.

## సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి సంఘీభావం

**-జేఏసీ మౌన ప్రదర్శన**



**గోదావరిఖని, డిసెంబర్ 27 (నినాదం):** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తమ ఇల్లు కూల్చివేయబడ్డ స్థలంలోనే న్యాయపోరాటం చేస్తున్న సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి సంఘీభావంగా సేవ్ రామగుండం జేఏసీ ఆధ్వర్యంలో శనివారం మౌన ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన చౌరస్తా నుంచి కళ్యాణ్‌నగర్, లక్ష్మీనగర్ మీదుగా దీక్షా స్థలం వరకు ప్రజలు శాంతియుతంగా నడక ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భేగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ.. అనుమతులు ఉన్న ఇల్లు అక్రమంగా కూల్చివేయడం బాధాకరమని పేర్కొన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ బాధ్యత వహించి మల్లేష్ కుటుంబానికి పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రామగుండంలో జరుగుతున్న అక్రమ కూల్చివేతలను తక్షణమే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధికి జేఏసీ వ్యతిరేకం కాదని, కానీ చట్టపరంగా, ప్రజలతో చర్చించి ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వం చెబుతున్న 1000 కోట్ల అభివృద్ధిలో కనీసం 10 కోట్లు కేటాయించి ఇళ్లు, భూములు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రజలను నమ్మబలికే అభివృద్ధి చేస్తే ఆందోళనల అవసరం ఉండదని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమానికి జేఏసీ కోఆర్డినేటర్లు పర్లపల్లి రవి, కొండపర్తి సంజీవ్‌కుమార్ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి, నారాయణ దాస్ మారుతి, మూల విజయారెడ్డి, గోపు ఐలయ్య యాదవ్, బీజేపీ నాయకులు మీరు హనుమంత్ గౌడ్, కోమల మహేష్, కందుల సంధ్యారాణి, జక్కుల నరహరి, పిడుగు కృష?, మూకిరి రాజు, ఆకుల శశికుమార్, జనసేన నాయకుడు ఆశ్రిత్ గౌడ్,హెచ్.ఎమ్.ఎస్. నాయకుడు తోట వేణు,ఐఎఫ్టియు నాయకులు ఐ.కృష్ణ, రాజేశం,న్యూ ఇండియా పార్టీ నాయకులు లక్ష్మణ్, జె.వి.రాజు,మాజీ కార్పొరేటర్లు కృష్ణవేణి, జనగామ కవిత, సరోజినిఅలాగే రాజకీయ, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధిలో భాగంగా మా షాపులు తొలగించిన మాకు న్యాయం చేశారు

**-ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు శివాజీ నగర్ వ్యాపారుల కృతజ్ఞతలు**



**గోదావరిఖని, డిసెంబర్ 27 (నినాదం):** శివాజీ నగర్ మున్సిపల్ కాంప్లెక్స్‌లో శివాజీ నగర్‌కు చెందిన బట్టల వ్యాపారులు, బుక్క దుకాణదారులు, ఫ్లవర్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భేగా రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు.వ్యాపారులు మాట్లాడుతూ..పట్టణ అభివృద్ధి భాగంగా శివాజీ నగర్‌లో రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల మెరుగుదల కోసం తమ షాపులు తొలగించాల్సి వచ్చినప్పటికీ, తమ జీవనాధారం దెబ్బతినకుండా వెంటనే ప్రత్యామ్నాయంగా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాలు కేటాయించడం ద్వారా ఎమ్మెల్యే న్యాయం చేశారని పేర్కొన్నారు.ఎప్పుడూ ఎవరికీ అన్యాయం చేయకుండా ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తున్న ప్రజానేతగా రాజ్‌ఠాకూర్ నిలుస్తున్నారని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి జరుగుతున్నప్పటికీ వ్యాపారస్తుల ఉపాధి క్షీణించకూడదన్న దృఢసంకల్పంతో పనిచేస్తున్నారని కొనియాడారు.గోదావరిఖనిలో వ్యాపార వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ఎమ్మెల్యే పాత్ర కీలకమని, భవిష్యత్తులో కూడా ప్రజలతోపాటు ఉంటూ అభివృద్ధిని కొనసాగించాలని వ్యాపారులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శివాజీ నగర్ బట్టల వ్యాపార సంఘం అధ్యక్షులు నమని సదయ్య, వంగ దేవేందర్, పి.అంజయ్య, బూర్ల సతీష్, గోలి రంగన్న, ఆడెపు శంకర్, ఎం.రాజమల్లు, ఎం.రమేష్, వంగ నవీన్, గజర్ల అరుణ్, కె.సంపత్, టీ.రాజమౌళి, మురళి, రాజమౌళి, సత్యం, ఎం.శ్రీనివాస్, గట్టయ్య, బుక్క దుకాణాల అధ్యక్షులు చింతల సదానందం, ఫ్లవర్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుడు సతీష్ మొదలైన వారు పాల్గొన్నారు.